ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
జిల్లా వార్తలు
5
శనివారం 16 ఆగస్టు 2025



ప్రభుత్వ సలహాదారును కలిసిన జీఎం



మొక్కను అందిస్తున్న జీఎం శ్రీనివాస్

శ్రీరాంపూర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావును శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎం. శ్రీనివాస్ శుక్రవారం కలిశారు. ఆయనకు మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. వేణుగోపాల్‌రావు మంచిర్యాల జిల్లా స్వాతంత్ర్య దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

విద్యార్థినికి నగదు పురస్కారం



విద్యార్థికి నగదు పురస్కారం అందిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయుడు రామయ్య

చెన్నూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి అధిక మార్కులు సాధించిన మౌనికకు దివంగత పులి ప్రభాకర్‌రావు స్మారకార్థం ఆయన కుమారుడు పులి కిశోర్‌కుమార్ సహాయంతో రూ. 10వేల నగును విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు గురుకృప స్పోర్ట్స్ ప్రధానకార్యదర్శి కారంగుల రామయ్య చేతుల మీదుగా అందజేశారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో విద్యార్థినికి నగదు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ హమీద్, వ్యాయామ ఉపాధ్యాయులు పణిరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హమాలీల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి,ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): హమాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వందృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అగర్వాల్ భవన్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ హమాలీ సంఘం మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హమాలీలు ఎదుర్కొంటు న్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత తీసుకుంటానన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వంలో హమాలీలకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురవ కుండా పాలన సాగిస్తుందన్నారు. ఎన్నిక ల్లో కాంగ్రెస్ ప్రభుత్వం హమాలీలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని పేర్కొన్నారు. అంతకుముందు హమాలీలు పాత బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు హమాలీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ తమ డిమాండ్లను నెరవేర్చాలని ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హమాలీ సంఘం జిల్లా అధ్యక్షులు గెల్లి రాజలింగుతో పాటు పలువురు నాయకులు, హమాలీలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి భాగస్వాములు కావాలి



జాతీయ పతాకానికి వందనం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్

- స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిగానే ప్రభుత్వ ప్రజాస్వామ్య పాలన
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌రావు
- కలెక్టరేట్ ఆవరణలో స్వాతంత్ర్య వేడుకలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక నృత్యాలు, స్టాళ్లు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్‌రావు పేర్కొన్నారు. కలెక్టర్ కుమార్‌దీపక్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, కనీసవేతనాల సంఘం ఛైర్మన్ బి. జనక్‌ప్రసాద్, అదనపు కలెక్టర్ చంద్రయ్యలతో కలిసి శుక్రవారం 79వ స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ70 ఏళ్లుగా ప్రజా పంపిణీ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుందన్నారు. 13వేలకోట్ల రూపాయల వ్యయంతో 3కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. జిల్లాలో 2,47, 923 మంది కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 25లక్షల 35వేల మంది రైతులకు 20వేల 616కోట్ల రూపాయల రుణమాఫీ చేశామన్నారు. జిల్లాలో రైతు బీమా పథకం కింద 83వేల 114మంది రైతులను చేర్చి ఇప్పటి వరకు 347 మంది రైతులకు రూ.5లక్షల చొప్పున 17కోట్ల 35లక్షల రూపాయలు చెల్లించామన్నారు. తొలివిడత ప్రతి నియోజకవర్గంలో 3వేల 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామ న్నారు. ఇందుకు గాను 22వేల 500కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామన్నారు. రాజీవ్ ఆరోగ్య పరిధిని రూ.5లక్షల నుంచి 10 లక్షలకు పెంచామన్నారు. 27ఎకరాల విస్తీర్ణంలో 2వేల 700కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆసుపత్రి భవనసముదాయాన్ని నిర్మిస్తున్నామన్నారు. ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మీ పథకం కింద ఆడ బిడ్డలకు ఆర్‌టీసీలో ఉచితరవాణ సౌకర్యా న్ని కల్పించామన్నారు.

గృహజ్యోతితో లబ్ధి..

గృహజ్యోతి పథకం ద్వారా 200 యూ నిట్ల ఉచిత విద్యుత్‌సరఫరా ద్వారా జిల్లా లో ప్రతినెల సుమారుగా లక్ష నివాసాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ లక్షా 25వేల 759మంది వినియోదారులకు నెలకు 4కోట్ల96లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ ఇప్పటి వరకు 71కోట్ల 38లక్షల రూపా యల లబ్ధి చేకూర్చిందన్నారు. ఇందిరా మహిళాశక్తి ద్వారా రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వర్లను చేయాలన్న సంకల్పంతో జిల్లాలో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు దండేపల్లి మండలంలో శంకు స్థాపన చేసి మరొక ప్లాంట్‌కు మందమర్రి మండలాన్ని గుర్తించామన్నారు. మహిళ లు పెట్రోల్‌బంక్‌ల నిర్వహణ, మహిళాశక్తి క్యాంటీన్లనిర్వహణ చేపట్టారన్నారు. రాష్ట్రంలో భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టి రైతులకు అనుకూలంగా అప్పీలు వ్యవస్థను పొందుపరిచి పైలెట్ ప్రాజెక్టుకింద భీమారం మండలాన్ని ఎంపికచేసి ప్రత్యేక రెవెన్యూ సదస్సు నిర్వహించి భూ సంబంధిత దరఖాస్తులు స్వీకరించామన్నారు. జిల్లా అభివృద్ధికి నిరంతరం పని చేస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీక్రిష్ణ, శాసనమండలి సభ్యులు దండేవిఠల్‌లకు, జిల్లా యంత్రానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధికారులు దుర్గప్రసాద్, డీఆర్‌డీఏ కిషన్, డీపీవో వెంకటేశ్వర్‌రావు, ఏవో పిన్నరాజేశ్వర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, డీసీపీ భాస్కర్, క్రిష్ణమూర్తి, డీటీవో సంతోస్ కుమార్, డీటిడీవో జనార్ధన్, రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.



నస్పూర్: సీసీసీ కార్నర్ రాజీవ్ చౌరస్తా వద్ద డీసీసీ అధ్యక్షురాలు సురేఖ



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్



జెండావందనం చేస్తున్న సీపీ అంబర్‌కిషోర్‌ఝా



జెండావందనం చేస్తున్న మున్సిపల్ కమిషనర్ సంపత్



జెండావందనం చేస్తున్న డీసీపీ భాస్కర్



చెన్నూరు మున్సిఫ్ కోర్టులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి రవి



నస్పూర్ కాలనీలో జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు శంకర్

ఊరూరా..సంబరంగా

లక్సెట్టిపేట: పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, అన్నివిద్యాసంస్థల్లో అదేవిధంగా వివిధ పార్టీల, సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ దిలీప్‌కుమార్, సీఐ రమణ మూర్తి, ఎస్ఆర్‌వో బాల్‌కిషన్, సూపరిండెంట్ ఆకుల శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ కల్లెడ రాజశేఖర్, ఎంపీడీవో సరోజ, ఏవో శ్రీకాంత్, ఎంఈవో శైలజ, సీడీపీవో రేష్మా, డీఆర్‌వో సునీత జాతీయపథాకాన్ని ఎగురవేసారు. బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో మాజీఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరీఫ్, బీజేపీ ఆధ్వర్యంలో హరిగోపాల్‌రావు జాతీయ జెండాలను ఎగుర వేశారు.

చెన్నూర్ : చెన్నూరు పట్టణంలోని మున్సిఫ్ కోర్టుఆవరణలో న్యాయమూర్తి పర్వతపు రవి, తహసీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్‌కమీషనర్ మురళీకృష్ణ, ఎంపీడీవో మోహన్, సీఐ దేవేందర్‌రావు, విద్యాధికారి దత్తుకుమార్, చెన్నూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అట్టెం మధునయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

నస్పూర్ : నస్పూర్ పట్టణం పరిధిలో వాడవాడాల శుక్రవారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో, వివిధ కులసంఘాలు, కూడళ్ల వద్ద రాజకీయ పక్షాలకు చెందిన నేతలు త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. సీసీసీ కార్నర్ రాజీవ్ చౌరస్తావద్ద జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు జెండాను ఆవిష్కరించారు. నస్పూర్‌లోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, తెలంగాణతల్లి చౌరస్తావద్ద మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, బీఆర్ఎస్ పట్టణ పార్టీ కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు సుబ్బయ్య జెండాలను ఎగురవేసారు. గోదావరి కాలనీ షిర్కే చౌరస్తాలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్, ఆయా కూడళ్ళ వద్ద మల్లయ్య, రాజేశ్వర్ రావులు త్రివర్ణ పతాకాలను ఎగుర వేశారు.



స్టాళ్లను సందర్శిస్తున్న కలెక్టర్, ప్రభుత్వ సలహాదారులు వేణుగోపాలరావు

మంచిర్యాలక్రైం: స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని రామగుండం పోలీసు కమిషనరేట్ అంబర్‌కిషోర్‌ఝా అన్నారు. కమిషనరేట్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● మంచిర్యాల కోర్టుల సముదాయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీరయ్య జెండా ఆవిష్కరించి వందనం సమర్పించారు. న్యాయమూర్తులు, న్యాయ వాదులు పాల్గొన్నారు.

●మంచిర్యాల డీసీపీ కార్యాలయంలో డీసీపీ భాస్కర్ జెం డానుఎగురవేసి వందనం సమర్పించారు.

●ఫైర్‌స్టేషన్‌లో జిల్లా ఫైర్ అధికారి భగవాన్‌రెడ్డి జెండా వందనం సమర్పించారు. ఫైర్ ఆఫీసర్లు రమేష్, స్టేషన్‌ఫైర్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

●మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ సంపత్ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. అసిస్టెంట్‌కమిషనర్ రాజ్‌మనోహర్, సిబ్బంది, మాజీ కౌన్సిలర్ సుధమల్ల హరిక్రిష్ణలు పాల్గొన్నారు.

●జిల్లా ఫారెస్టు కార్యాలయంలో సీఎఫ్‌వో శాంతారాం జెం డావందనం సమర్పించారు. అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

●మంచిర్యాల పట్టణం నగరపాలక సంస్థ ఎదురుగా రాష్ట్ర కాంట్రాక్టు యూనియన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో సుదమల్ల హరిక్రిష్ణ జెండాను ఎగురవేసి వందనం సమర్పిం చారు. కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు. .

●ఎందరో మహనీయుల త్యాగఫలంతోనే స్వాతం త్ర్యం సిద్దించిందని డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. నాయకులు చిట్ల సత్యనారాయణ, తిరుపతి, నరేశ్, రజిత, తాజా మాజీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మంచిర్యాలక్రైం : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎస్ఆర్‌కేఎం బీఎస్సీ నర్సింగ్ కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు వేషధారణలో నృత్యాలతో అలరించారు.

కళాశాల ఛైర్మన్ గోనే శ్యాంసుందర్ రావు, డైరెక్టర్‌తి రుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ ప్రేంకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు పురస్కారం..



అవార్డు అందుకుంటున్న డీఆర్‌డీవో కిషన్

మంచిర్యాల జిల్లాలో వివిధ రంగాలలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ కుమార్‌దీపక్, సీపీ అంబర్‌కిషోర్‌ఝా, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



డీఈవో యాదయ్య



స్పెషల్ బ్రాంచి లక్షెట్టిపేట సర్కిల్ ఏఎస్సై రవీందర్



హెడ్‌కానిస్టేబుల్ రిజ్వాన్ స్పెషల్ బ్రాంచి మంచిర్యాల



స్పెషల్ బ్రాంచి బెల్లంపల్లి ఎస్సై రాజన్న



ఇంటలిజెన్స్ హెడ్‌కానిస్టేబుల్ దిలీప్ కుమార్



ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గా ప్రసాద్



డిప్యూటీ తహసీల్దార్ గడియారం శ్రీహరి



మైనార్టీ వెల్ఫేర్ అధికారి నీరటి రాజేశ్వరి



కానిస్టేబుల్ శ్రీనివాస్ ఆర్టీవో కార్యాలయం



మెడికల్ అధికారి శివప్రతాప్



ఉపాధ్యాయురాలు శాంకరి



అంజయ్య బెల్లంపల్లి ప్రిన్సిపాల్



జనార్దన్ 108 ఉద్యోగి, దండేపల్లి



సీడీపీవో రేష్మ



ఎస్ఐశ్యాం పటేల్



సీఐ దేవయ్య

వాడవాడలా ఎగిరిన మువ్వన్నెల జెండా

● పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు ● ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు



కాగజ్‌నగర్‌లో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు



జడ్పీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, పాల్గొన్న అధికారులు

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ఆయా మండాల్లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ కార్యాల యంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా గ్రంథాలయంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కోర్టు అవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్, జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కాంతిలాల్ పాటిల్, జిల్లా అటవిశాఖ కార్యాలయంలో డీఎఫ్‌వో నీరజ్‌కుమార్, మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, పంచాయతీరాజ్ కార్యాలయంలో ఈఈ కృష్ణ, నీటిపారుదల కార్యాలయంలో ఈఈ గుణవంత్‌రావు, జెండా ఎగురవేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో లోకేశ్వర్‌రావు, బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి, తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రియాజ్ అలీ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గజానంద్ జెండా అవిష్కరించారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణం లోని గాంధీచౌక్, ఎమ్మెల్యే నివాసంలో సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, అన్నదాన సత్రం వద్ద సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, సర్‌సిల్క్ కాలనీలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో పాటు ఆయా పార్టీల నాయకులు వివిధ కూడళ్లలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అన్నీ ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక శిశు మందిర్ హైస్కూల్ మందిర్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

కాగజ్‌నగర్ టౌన్, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఆదర్శనగర్ సరస్వతీ శిశు మందిర్ ఎస్పీఎం క్రీడా మైదానంలో డిఏవి లక్ష్మీపతి సింఘానియా పాఠశాల విద్యార్థులు, పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): మండలంలో జెండా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ సూర్యప్రకాష్, సీఐ సంజయ్, ఎస్సై చంద్రశేఖర్, ఎంపీడీవో శంకరమ్మ, డాక్టర్ సుజిత్ బీఆర్ఎస్‌మండల అధ్యక్షుడు రాంబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్ రమేశ్ తదిదరులు పాల్గొన్నారు.

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా జెండాలను ఎగురవేశారు. విద్యార్థులు భారతమాత వేషధారణలో ర్యాలీ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ కవిత, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఏవో గోపీకాంత్, వైద్యాధికారి వినయ్, ఏపీఎం కోనయ్య, పీఏసీఎస్ చైర్మన్ జాబిరే పెంటు, ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

లింగాపూర్, (ఆంధ్రజ్యోతి): మండలంలో వాడవాడలా జెండా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో రామచందర్, ఎస్సై గంగన్న, ఎంఈవో శ్రీనివా స్, కేజీబీవీ అధికారిణి భారతి తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(యు), (ఆంధ్రజ్యోతి): మండలంలో వాడవాడలా జెండా ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ ప్రహ్లాద్, ఎంపీడీవో కృష్ణారావు, ఎంఈవో కుడ్మేత సుధాకర్,ఎస్సై రామకృష్ణ, సహకార సంఘం చైర్మన్ కేంద్రే శివాజీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోడసం ధర్మారావు, కాంగ్రెస్ నాయకుడు ఆత్రం దౌలత్‌రావు కేజీబీవీ ప్రత్యేక అధికారి స్వప్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంత్‌రావుతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కౌటాల, (ఆంధ్రజ్యోతి): మండలంలో స్వాతంత్ర్యత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దాద్ ప్రమోద్, సీఐ సంతోష్ కుమార్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మాంతయ్య, ఎంపీవో మహేందర్‌రెడ్డి, ఎంఈవో హనుమంతు, ఏవో ప్రేమలత, డాక్టర్ శ్రీకాత్, ఏపీఎం వినేష్ తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపలి, (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా జెండా పండుగ ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ దౌలత్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఎఫ్ఆర్వో సుభాష్, ఎస్సై నరేష్, ఐకేపీ ఏపీఎం మోహన్‌లాల్, ఎంఈవో జయరాజు తదితరులు జెండాలను ఎగురవేశారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా జెండాలు ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎస్సై సర్తాజ్‌పాషా, ఏవో నాగరాజు, అటవీశాఖ రేంజ్ అధికారి ముసావీర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఓంప్రకాష్, ఎంఈవో సునీత, కేజీబీవీ ఎస్‌వో అరుణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్రీవర్ధన్, రంగనాయక ఆలయ కమిటీ అధ్యక్షుడు మహేష్ పాల్గొన్నారు.

పెంచికలపేట, (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లో తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీవో ఆల్బర్ట్, ఎఫ్ఆర్వో అనీల్‌కుమార్, ఎస్సై అనీల్‌కుమార్, ఏఈవో మనీషా, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ భూమేశ్వర్, ఎంపీడీవో అంజద్‌పాషా, ఎస్సై మధుకర్, ఏవో యుగేందర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అస్మత్‌అలీ, ఐకేపీ ఏపీఎం ముక్తేశ్వర్, ఎంఈవో ప్రకాష్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కుసుమ్‌రావు, బీఆర్ఎస్ నాయకుడు కలాం తదితరులు పాల్గొన్నారు.

దహెగాం, (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా జెండాలు ఎగురవేశారుర. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ మునావర్‌షరీఫ్, ప్రత్యేకాధికారి సజీవన్, ఎస్సై విక్రమ్, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి గౌడ్, కేజీబీవీ ఎస్‌వో జ్యోతి, ఐకేపీ ఏపీఎం ప్రకాష్, డాక్టర్ అశ్విని, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కిషన్‌రావు, ఏఈవో వంశీ పాల్గొన్నారు. కాగా ఎంపీడీవో కార్యాలయ అవరణలో మండల ప్రత్యేకాధికారి సజీవన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సమయంలో ముడి విప్పుకోలేదు. కార్యాలయ సిబ్బంది భవనం పైకి ఎక్కి సవరించిన అనంతరం జెండా ఎగురవేశారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండలంలో వాడవాడలా జెండా వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ రహీముద్దీన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఎంపీడీవో సత్యానారాయణ, ఎస్సై కమలాకర్, సహకార సంఘం చైర్మన్ బాపు, ఏవో గిరీష్, ఎంఈవో వేణుగోపాల్‌రావు పాల్గొని జెండా ఎగురవేశారు.

తొలిసారి జెండా ఆవిష్కరణ



జెండా ఎగుర వేస్తున్న సీఆర్టీ

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): మండలంలోని మెట్టపిప్రి పరిధిలోని పాటగూడలో శుక్రవారం సీఆర్టీ మొదటి సారిగా జెండా ఎగురవేశారు. పాటగూడ గ్రామం పూర్తిగా కొలం గిరిజనులే నివసిస్తున్నారు. ఇక్కడ సుమారు 20 కుటుంబాలు ఉంటాయి. ఇది మెట్టపిప్రి పంచాయతీ పరిధిలో ఉంటుంది. ఇక్కడ గత ఏడాది వరకు పాఠశాల లేదు. ఇక్కడ ఉన్న పిల్లలు పంచాయతీ కేంద్రానికి చదువుకునేందుకు వెళుతుంటారు. కాగా ఈ ఏడాది ఇక్కడ అధికారులు రెండో తరగతి వరకు పాఠశాల ప్రారంభిచారు. సుమారు 20 మంది విద్యార్థులను చేర్పించారు. వీరికి పాఠాలు బోధించేందుకు సీఆర్టీని నియమించారు. ఈ మేరకు ఆ పాఠశాలలో సీఆర్టీ గ్రామస్థులతో కలిసి జెండా ఆవిష్కరించడంతో హర్షం వ్యక్తం చేశారు.







జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్



వాంకిడిలో జెండాకు వందనం చేస్తున్న అధికారులు



సిర్పూర్(టి)లో జెండా అవిష్కరిస్తున్న తహసీల్దార్ రహీముద్దీన్



బెజ్జూరులో వందనం చేస్తున్న అధికారులు

ఆలయాల్లో ఎక్కాహం

కెరమెరి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండంలోని హనుమాన్ ఆలయాల్లో ఏటా నిర్వహించే ఎక్కాహం భజనలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. శ్రావణమాసంలో గ్రామస్థులం దరూ కలిసి 24 గంటల పాటు భజన చేయడం అనవాయితీగా వస్తుంది. మండలంలోని కెరమెరితో పాటు గోయగాం, సాంగ్వీ, సావర్‌ఖేడ, ఇందాపూర్, నిషానితో పాటు పలు గ్రామాల్లో భజన లు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో గ్రామ పటేళ్లు శంకర్, గ్రామస్థులు లక్ష్మణ్, పోశెట్టి, బాపూజీ, బుచ్చన్న, పుల్లయ్య, ము కుందరావు, సునీల్, సురేష్, నాగార్జున పాల్గొన్నారు.

విరివిగా మొక్కలు నాటాలి



మొక్కలు నాటుతున్న అధికారులు, ఉపాధ్యాయులు

సిర్పూర్(యు), ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఆవరణలో ఆత్రం మాన్విత శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రహ్లాద్, ఎంపీడీవో కృష్ణారావు, ఎస్సై రామకృష్ణ, ప్రిన్సిపాల్ వెంకట్ స్వామి, ఫౌండేషన్ నాయకులు ఆత్రం సునిల్‌కుమార్, కరాటే లక్ష్మన్, ఆత్రం నాగోరావు,కనక విలాష్,ఉపాధ్యాయులు ఆత్రం ధర్మరావు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

బెజ్జూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సహకార సంఘాల కాల పరిమితి మరో ఆరు నెలల గడువు పెంచడాన్ని హర్షిస్తూ మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో చైర్మన్ ఓంప్రకాష్, కార్యదర్శి సత్యనారాయణగౌడ్, డైరెక్టర్‌లు శ్రీవర్ధన్, భీమన్న, సతీష్, నాయకులు నాహీర్ అలీ, సుధాకర్‌గౌడ్, శంకర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడిని ఆశ్రమంలో చేర్పించిన ఎస్సై



వృద్ధుడిని ఆశ్రమానికి తరలిస్తున్న ఎస్సై విక్రమ్

దహెగాం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): అనాథ వృద్ధుడిని మంచిర్యాల ఆశ్రమానికి తరలించి ఎస్సై విక్రమ్ మానవత్వం చాటుకున్నారు. మండలంలోని ఇట్యాల, బోడపల్లి సమీపంలో ఓ వృద్ధుడు(70) కొంతకాలంగా అనాథగా తిరుగుతున్నాడు. గమనించిన ఎస్సై విక్రమ్ సిబ్బందితో కలిసి అనాథ వృద్ధుడికి అన్నం పెట్టారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు డీఎస్పీ రామానుజం సుచనలతో సీఐ కుమారస్వామి ఆధ్వర్యంలో ఎస్ఆర్ఎస్ యూత్ సభ్యుల సహకారంతో వృద్ధుడిని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కల్వరి అనాథ ఆశ్రమానికి తరలించారు. కార్యక్రమంలో ఎస్సైతో పాటు ఎస్ఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

సిర్పూర్(టి), ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన సిర్పూర్(టి) మండలానికి చెందిన జర్నలిస్టు నేరేటి శ్రీధర్ కుటుంబాన్ని శుక్రవారం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు పరామర్శించారు. అనంతరం మండల కేంద్రానికి చెంది న రైల్వే స్వీపర్ ఉద్యోగి జంషీద్ అహ్మద్ రైలు ప్రమాదంలో మృతి చెందగా కుటుంబ సభ్యులను సైతం పరామర్శించారు. ఆయన వెంట సాయి, శంకర్, అశోక్ ఉన్నారు.

సింగరేణి సమాచారం

ఎస్టీపీపీలో స్వాతంత్ర్య వేడుకలు



ఎస్టీపీపీలో స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన ఈడీ, జీఎం

జైపూర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : జైపూర్‌లోని ఎస్టీపీపీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎస్టీపీపీ ఈడీ చిరంజీవి, జీఎం శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఈడీకి గౌరవ వందనం సమర్పించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాటాల వల్ల మనం ఈ రోజు స్వేచ్ఛ స్వాతంత్ర్యలను అనుభవిస్తు న్నామన్నారు. సింగరేణి సీఎండీ బలరాం ఆధ్వర్యంలో సింగరేణి ప్రగతి పథంలో ముందుకు వెళ్తుందన్నారు. గత సంవత్సరం 71.93 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి 66.26 మిలియన్ టన్నుల బొగ్గును వినియోగదారులకు సరఫరా చేశామని అన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ దేశంలోనే అత్యుత్తమంగా నిలవడం గర్వకారణమన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 75.97 శాతం పీఎల్ఎఫ్‌తో 7896 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి రాష్ట్ర, దేశ అవసరాలకు సరఫరా చేశామన్నారు. ప్లాంట్ ప్రాంగణంలో మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్‌ను నిర్మించడానికి నిర్ణయించి ఇప్పటికే బీహెచ్‌ఈఎల్ కంపెనీకి నిర్మాణ బాధ్యతలను అప్పగించామని తెలిపారు. మరో 4 ఏండ్లలో నిర్మాణం పూర్తయితే కంపెనీ ఆర్థిక పరిపుష్టికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. అనం తరం ఉత్తమ ఉద్యోగులు కుమురం శ్రీనివాస్, ఎండీ అమీనుల్లాలను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్ర మంలో సీఐఎస్ఎఫ్ కమాండెంట్ సంచల్ సర్కార్, అధికారులు న ర్సింహారావు, మురళీధర్, శ్రీనివాస్, స్వామిరాజు, మహేందర్, అజా జుల్లాఖాన్, కిరణ్‌బాబు, అఖిల్‌కపూర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

దేశ అభివృద్ధిలో సింగరేణిది ప్రముఖ పాత్ర

శ్రీరాంపూర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): దేశ అభివృద్ధిలో సింగరేణి ప్రముఖ పాత్ర పోషిస్తోందని జీఎం ఎం.శ్రీనివాస్ అన్నారు. స్థానికంగా శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో జీఎం మాట్లాడారు. థర్మల్ విద్యుత్ సంస్థలకు సింగరేణి ద్వారా బొగ్గు సరఫరా అవుతోందని, తద్వారా దేశవ్యాప్తంగా వెలుగులు ప్రసరిస్తున్నాయని అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా ఉందని చెప్పారు. ఈ నెల 13వ తేదీ వరకు 22.14 మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీశామని తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలో 65.16 లక్షల టన్నులు లక్ష్యం కాగా, ఇప్పటికే 21.87 లక్షల టన్నుల బొగ్గును వెలికితీశామన్నారు. ఉత్పత్తి సాధనలో అందరం భాగస్వాములు కావాలని సూచించారు. శ్రీరాంపూర్ ఏరియా నుంచి ఎస్ఆర్‌పీ 3, 3ఏ గని ఫోర్‌మెన్ కంపెనీస్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికై సీఎండీ చేతులమీదుగా సన్మానం అందుకోవడం అభినందనీయమన్నారు. ఏరియాలో 19 మంది ఉత్తమ ఉద్యోగులను సన్మానించామన్నారు. అనంతరం సింగరేణి కళాశాల, పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఐటీయూ సీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు కె. వెంకటేశ్వర్ రెడ్డి, ఇన్‌చార్జి ఎస్ఓ టు జీఎం ఏవీ రెడ్డి, ఏజీఎం(ఫైనాన్స్) బీభత్స, ఓసీపీ పీవో వెంకటేశ్వర్లు, ఏజెంట్లు రవి కుమార్, శ్రీధర్, డీజీఎంలు అనిల్ కుమార్, రాజన్న, సారయ్య, మల్లయ్య, ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డి, సంక్షేమాధికారులు దేవేందర్ రెడ్డి, కాంతారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీఎం శ్రీనివాస్

యూనియన్ కార్యాలయాల్లో జెండా వేడుకలు

శ్రీరాంపూర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్‌లోని యూనియన్ కార్యాలయాల్లో శుక్రవారం జెండా వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెచ్ఎంఎస్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు సారయ్య ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. సింగరేణి సంరక్షణకు, ఇతర సమస్యల పరిష్కారంలో తమ యూనియన్ ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గోళ్ల సత్యనారాయణ, దుర్గం లక్ష్మణ్, పులి రాజేంద్ర ప్రసాద్, తుల అనిల్, మీసాల మహేందర్, జాగృతి నాయకులు అనిల్ అద్దూరి, సందీప్ గౌడ్, సతీష్, నరేష్, తదితదితరులు పాల్గొన్నారు. ఏఐటీయూసీ బ్రాంచ్ ఆధ్వర్యంలో నర్సయ్య భవన్‌లో జెండాను ఎగురవేసిన అనంతరం ఉప ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా మాట్లాడారు. కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, నాయకులు అఫ్రోజ్‌ఖాన్, పిట్ కార్యదర్శులు పాల్గొన్నారు. క్రిష్ణకాలనీలోని సీఎస్ఐ వెస్లీ చర్చిలో వేడుకలు నిర్వహించారు. పాస్టరేట్ స్టివార్ట్ కామిల్ల వినయ ప్రశాంత్ జెండాను ఆవిష్కరించారు.

బెల్లంపల్లి ఏరియాకు పూర్వ వైభవం

రెబ్బెన, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి ఏరియాకు పూర్వ వైభవం రానుందని బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో అయన మాట్లాడారు. ఎందరో మహనీయుల త్యాగల వల్ల స్వాతంత్ర్య సిద్ధంచినట్టు వివరించారు. మహనీయుల ఆశయా సాధన కోసం అంతా కృషి చేయాలన్నారు. అలాగే సింగరేణిలో త్వరలో ప్రారంభం కానున్న గోలేటి, మాదారం ఉపరితల గనుల ద్వారా బెల్లంపల్లి ఏరియాకు మంచి రోజులు వస్తాయన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో అయా శాఖల అధికారులు, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



ఉత్తమ కార్మికులతో జీఎం విజయభాస్కర్‌రెడ్డి

ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తున్నాం

వందవంద్రిటౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థ ప్రతి సంవత్సరం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తున్నామని, మందమర్రి జీఎం దేవేందర్ అన్నారు. ఏరియాలోని జీఎం కార్యాలయంలో శుక్రవారం నిర్వహిం చిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎస్అండ్‌పీసీ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీఎం మా ట్లాడుతూ దీనంతటికి కారణం అధికారులు, ఉద్యోగులు కలిసికట్టుగా పని చేయడమే అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 11 సంవత్సరాల్లో సింగరేణి సంస్థ స్వయం ప్రతిపత్తితో ప్రగతి పథంలో దూసుకపోతుందని తెలిపారు. మిగితా సమస్యలతో పోల్చి చూస్తే బొగ్గు కంపెనీల కన్న సింగరేణి అన్నింట్లో అగ్రభాగాన ఉందన్నారు. సీఎండీ ఆదేశాల మేరకు ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం ప్రణాళిక బద్ధంగా పని చేస్తూ పెద్దపీట వేస్తుందని తెలిపారు. 2024-25 ఏరియా ఉత్పత్తి లక్ష్యం 34.60లక్షలు టన్నులు కాగా ఇప్పటి వరకు 27.11లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించి 78శాతంతో ముందున్నామన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఏరియాకు 27.80లక్షల టన్నులు నిర్దేశించగా ఇప్పటి వరకు 9.62 లక్షల టన్నులు సాదించాల్సి ఉండా 6.11లక్షల టన్నులు సాధించి 64శాతంలో ఉన్నామన్నారు. కేకేసీ ఓసీ ఇప్పటి వరకు 59శాతం ఉత్పత్తిని సాధించిందని 102శాతంలో ఉన్నామని తెలిపారు. ఏరియాలోని 11 మంది ఉత్తమ ఉద్యోగులను పారదర్శకంగా ఎంపిక చేశామని తెలిపారు .క్రమశిక్షణతో పని చేస్తే గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యాక్రమంలో ఎస్ఓటు జీఎం విజయ ప్రసాద్, ఏఐటీయుసీ బ్రాంచి సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఎస్‌కే గ్రూపు ఏజెంటు కాదీర్, కెకే గ్రూపు ఏజెంటు రాంబాబు, అధికారుల సం ఘం అధ్యక్షుడు రమేశ్, సీనియర్ పీవో శంకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీఎం దేవేందర్

విద్యార్థులకు కుర్చీలు అందజేత

వేమనపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కేతనపల్లిలోని ప్రభుత్వ పాఠశాలకు శుక్రవారం ఆ గ్రామానికి చెందిన బొద్దున బాపూజీ విద్యార్థులకు కుర్చీలు, నోటుబుక్కులు అందజేసి తన ఉదారతను చాటుకున్నాడు. రూ. 10 వేల విలువ గల కుర్చీలను పంపించగా శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మీ విద్యార్థులకు అందించారు. ఆమె మాట్లాడుతూ కేతనపల్లికి చెందిన బాపూజీ గతంలో కూడా పాఠశాలకు బెంచీలు, పుస్తకాలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు లావణ్య, ప్రత్యేకాధికారి పవన్‌కుమార్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో మెలగాలి

బెల్లంపల్లి,ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎఎంసీ క్రీడామైదానంలో మురళీ క్రికెట్ అకాడమి ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి మురళీ క్రికెట్ అకాడమి టోర్నమెంట్ నిర్వహించడం గొప్ప విషయమన్నారు. క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడడమే కాకుండా శారీరక దృఢత్వం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాతరి స్వామితో పాటు వివిధ జిల్లాలకు సంబంధించిన క్రీడాకారులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకల్లో అపశ్రుతి

భీమారం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. తహసీల్దార్ సదానందం జాతీయ జెండాను తలకిందులుగా చేసి ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో జెండాను తలకిందులుగా వేయడం పట్ల సర్వత్రా అభ్యంతరం వ్యక్తపరుస్తున్నారు. కాగా కలెక్టర్ నుంచి షోకాజ్ నోటీసు అందికున్నట్లు సమాచారం.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

హాజీపూర్,ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): హాజీపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కుక్కల రాకేశ్(21) అనే యువకుడు మృతి చెందాడు. హాజీపూర్ ఎస్ఐ స్వరూప్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం రామకృష్ణాపూర్‌కు చెందిన కుక్కల రాకేశ్ అనేయువకుడు ఇద్దరి స్నేహితులతో కలిసి నిజామాబాద్‌కు వెళ్లి తిరిగి రామకృష్ణాపూర్‌కు వస్తుండగా వేంపల్లి శివారులో కల్వర్టును అతివేగంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రాకేశ్‌కు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న మరో ఇద్దరికి గాయాలయ్యాయి. మృతుడికి వివాహం కాలేదు. రాకేశ్ తండ్రి కుమార్ స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వాటర్ ప్యూరిఫయర్ అందజేత

శ్రీరాంపూర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): 6వ వార్డులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఆ వార్డు మాజీ కౌన్సిలర్ పూదరి కుమార్ వాటర్ ప్యూరిఫయర్ అందించారు. తాగు నీటికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు, పాఠశాల హెచ్ఎం ఆయన దృష్టికి తీసుకురావడంతో 15 వేల రూపాయల విలువైన పూరిఫయర్‌ను ఏర్పాటు చేసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయనను విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాతో సన్మానించారు.


దండేపల్లిలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే


జైపూర్‌లో జెండా ఎగుర వేస్తున్న ఏసీపీ వెంకటేశ్వర్


జెండా ఎగురవేస్తున్న రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి


ఆటో జేఏసీ ప్రణాళిక చైర్మన్ గాజుల ముకేష్‌గౌడ్

మువ్వన్నెల రెపరెపలు

●వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు.. ●అంబరాన్నంటిన సంబరాలు


మందమర్రిలో..


కాసిపేటలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ భోజన్న

మందమర్రిటౌన్ : పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజలింగు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రమేష్, పోలీస్ స్టేషన్‌లో సీఐ శశిధర్‌రెడ్డి, ఐటీఐ కళాశాలలో ప్రిన్సిపాల్ దేవానంద్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పట్టణాధ్యక్షుడు నోముల ఉపేందర్‌గౌడ్, బీఆర్ఎస్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ నాయకులు జె. రవీందర్, టీడీపీ ఆధ్వర్యంలో పట్టణాధ్యక్షుడు వాసాల సంపత్, సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సలేంద్ర సత్యనారాయణ, సీపీఎం కార్యాలయంలో వెంకటస్వామి, మార్కెట్ వ్యాపార కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు విజయ్, ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు రావికంటి వెంకటేష్, ఆటో యూనియన్ అధ్యక్షుడు మొయ్య రాంబాబు జెండాలను ఆవిష్కరించారు.

బెల్లంపల్లి: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఆర్డీవో కార్యాలయంలో సబ్‌కలెక్టర్ మనోజ్, కోర్టుట ప్రాంగణంలో జూనియర్ సివిల్ జడ్జి ముకేశ్, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ రవికుమార్‌తో పాటు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమేశ్, టీడీపీ, సీపీఐ, ఎంసీపీఐయు, టీబీజీకెఎస్ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు.

దండేపల్లి: 79వ స్వాతంత్ర దినోత్సవం పురష్కరించుకోని దండేపల్లి మండలం ఊరురా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడింది. పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, వివిధ పార్టీలు, కులసంఘులు, యువజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ జెండాలను ఎగురవేశారు. దండేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి దుర్గప్రసాద్, తహసీల్దార్ రోహత్‌దేశ్‌పాండే, ఎస్ఐ తైసినోద్దీన్, ఏవో అంజిత్‌కుమార్, ఎంఈవో దుర్గం చిన్నయ్య, పీఏసీఎస్ చైర్మన్‌లు లింగన్న, సురేష్, పీహెచ్‌సీలో వైద్యులు సతీష్, కాంత్రి, పశువైద్యధికారి ధన్‌రాజ్, గూడెం దేవస్థానంలో ఈవో శ్రీనివాస్, జాతీయ జెండాలను ఎగురవేసి వేడుకలను ఘనం గా జరుపుకున్నారు.

కాసిపేట: మండలంలో వివిధ రాజకీయ పార్టీల కార్యాల యం ముందు, కాసిపేట, దేవాపూర్ పోలీసు స్టేషన్ల ముందు ఎస్ఐలు, కాసిపేట 1, 2వగనులపై మేనేజర్, ఎంపీడీవో కా ర్యాలయం ముందు స్పెషల్ ఆఫీసర్ పురుషోత్తం నాయక్, తహసీల్దార్ భోజన్న, సహకార సంఘం చైర్మన్ రాంచం దర్, ఎంఈవో వెంకటేశ్వరస్వామి, వ్యవసాయాధికారి ప్ర భాకర్, తెలుగుపల్లి ఏపీఎం రాజ్‌కుమార్ జెండా ఎగురవేశారు.

మందమర్రిరూరల్ : ఎంపీడీవో రాజేశ్వర్, తహసీల్దార్ సతీష్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఊరు మందమర్రిలోని 220కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏడీఈ రాజ్ కుమార్ జెండా ఆవిష్కరించారు. ఏఈ వేముల మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపల్ సారా తస్లీమ్, ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

కోటపల్లి : కోటపల్లి మండలంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రూరల్ సీఐ బన్సీలాల్, ఎస్ఐ రాజేందర్, తహసీల్దార్ రాఘవేంద్రరావు, ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి, వైద్యాధికారిణి అరుణశ్రీ, సహకార పరపతి సంఘంలో చైర్మన్ సాంబగౌడ్, ఉన్న పాఠశాలలో హెచ్ఎం కృష్ణమూర్తి, మోడల్ స్కూల్, కళాశాలలో ప్రిన్సిపల్ రాజశేఖర్, ఏవో సాయికృష్ణ, కేజీబీవీలో ప్రత్యేకాధికారిణి హరిత, ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం మధునయ్య జెండాలను ఎగురవేశారు.

జైపూర్ : మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దార్ వనజారెడ్డి, ఏసీపీ వెంకటేశ్వర్, బీసీ బాలికల వసతి గృహంలో వార్డెన్ సుధా రాణి, ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మద్దుల సునీతరెడ్డి, ఏపీఎం సంతోష్, వ్యవసాయాధికారి మార్క్‌గ్లాడ్‌స్టన్, పీఏసీఎస్ చైర్మన్ గుండు తిరుపతి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

వేమనపల్లి : మండలంలో తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో కుమారస్వామి, ఎస్ఐ సురేష్, పశువైద్యాధికారి సుప్రియ, వైద్యాధికారి రాజేష్, మాజీ జడ్పీటీసీ సంతోష్‌కుమార్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మధుకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేణుమాధ వ్ రావు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

భీమారం: భీమారం ఎస్ఐ శ్వేత, ఎంపీడీవో మధుసూదన్, చేకుర్తి సత్యనారాయణరెడ్డి, తగరం మొండయ్య, ఎస్టీ నాయకపోడు కాలనీలో శ్రీనివాస్, రవి, అంబేద్కర్ విగ్రహం వద్ద కలగూర రాజ్‌కుమార్, ఎ మ్మార్పీఎస్ నాయకుడు సత్య నారాయణ, పద్మశాలి సంఘం అధ్యక్షుడు తిరుమల, వెంకటే శ్వర్లు, కేజీబీవీలో స్పెషల్ ఆఫీసర్ కనకలక్ష్మీ, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

నెన్నెల: మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో మహమ్మద్ అబ్దుల్ హై జాతీయ జెం డాను ఆవిష్కరించారు. డిప్యూటీ తహసీల్దార్ ప్రకాష్, అట విక్షేత్రాధికారి దయానంద్, ఏడీఏ సురేఖ, ఎస్సై ప్రసాద్, పీ హెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మణ్, ఏఈ రాజన్న మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ప్రాథమిక సహకార సంఘంలో చైర్మన్ మేకల మల్లేష్, గ్రామపం చాయతీ కార్యాల యంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మండల అధ్యక్షులు మల్లేష్, సాగర్‌గౌడ్, శేఖర్, నెన్నెల హైస్కూల్‌లో హెచ్ఎం చంద్రశేఖర్ జాతీయ జెండాలను ఎగ రవేశారు. గత సంవత్సరం ఎసెస్సీలో మండల టాపర్లుగా నిలిచిన నలుగురు విద్యార్థులకు రూ. 5 వేల చొప్పున పూర్వ హెచ్ఎం శ్రీరాంబట్ల రామ్మూర్తి అందజేశారు. మండ లానికి చెందిన విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ పవన్, స్పెషల్ బ్రాంచ్ ఏఎస్సై రాజన్న, కానిస్టేబుల్ వంశీ, ఏపీవో నరేష్, నందులపల్లి గ్రామ కార్యదర్శి పద్మనాభం జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారాలను ఉన్నతాధికారుల చేతుల మీదుగా అందుకున్నారు.

●అతి పొడవైన జాతీయ పతాకంతో స్వాతంత్ర సమర యోధుల వేశాధరణలతో చిన్నారుల ఊరేగింపు ఆకట్టుకుంది. మండల కేంద్రంలోని లోటస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు 79 మీటర్ల జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. కరస్పాండెంట్ మద్దెర్ల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కొండపర్తి వెంకటేశ్, టీచర్లు పాల్గొన్నారు.

కన్నెపల్లి: కన్నెపల్లి ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎస్ఐ భాస్కర్‌రావు, కన్నెపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రమేష్, కార్యదర్శి రాజ్ కుమార్, కేజీబీవీవో ప్రత్యేకాధికారిణి పద్మజ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానో పాధ్యాయులు, కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ నాయకులు మాధవరపు నర్సింగరావు, మాజీ జెడ్పీటీసీ కౌటారపు సత్యనారాయణ పాల్గొన్నారు.

భీమిని : తహసీల్దార్ బికర్ణ దాస్, ఎంపీడీవో గంగమోహన్, ఎస్సై విజయ్ కుమార్, పశు వైద్యులు కిరణ్ కుమార్, పీహెచ్‌సీలో వైద్యుడు అనిల్ కుమార్, ఎంఆర్‌సీలో ఎంఈవో కృష్ణమూర్తి, ఏపీఎం భూపతి బ్రహ్మయ్య, కస్తూర్బా పాఠశాలలో ప్రత్యేకాధికారి శారద, ఏవో యమున దుర్గ, గ్రంథాలయంలో రామారావు, కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో అధ్యక్షుడు గాదం లక్ష్మీనారాయణ, బీజేపీ కార్యాల యంలో అధ్యక్షుడు కొంక సత్యనారాయణ, పీఏసీఎస్‌లో సీఈ వో సంగర్స్ రాజేశ్వర్‌రావు త్రివర్ణ పతాకాన్ని ఆవిషరించారు.

హాజీపూర్: మంచిర్యాల జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో జడ్పీ సీఈవో గణపతి జాతీయ పతాకం ఎగురవేశారు. హాజీపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి డీఆర్‌డీఏ కిషన్, తహసీల్దార్ శ్రీనివాసరావు దేశ్‌పాండే జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. డీటీవో సంతోష్ ఎస్ఐ స్వరూప్ రాజ్ పతాకాన్ని ఎగురవేశారు. హాజీపూర్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట రవి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొగిలి శ్రీనివాస్ జెండాలను ఎగురవేశారు. గుడిపేట ప్రత్యేక పోలీసు బెటాలియన్‌లో కమాండెంట్ వెంకటరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

తాండూర్ : మండలంలో తహసీల్దార్ జ్యోత్స్న, ఎంపీడీవో శ్రీనివాస్, సీఐ దేవయ్య, ఎస్ఐ కిరణ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కొత్తపల్లి గ్రా మంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి విగ్నేష్ కార్మికులను సన్మానించారు.

జన్నారం: మండలంలో జాతీయ జెండా ఎగురవేశారు. మొదటగా రాజమనోహన్‌రెడ్డి ఎగు రవేయగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమర్‌షరీఫ్, ఎస్ఐ అనూష, ఎఫ్‌డీవో రామ్మో హన్ జెండా ఎగురవేశారు. కలమడుగు వివేకానంద పాఠశాలలో ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న ఇద్దరు జవాన్లు భూమేశ్, రమేశ్‌లను ఆ పాఠశాల కరస్పాం డెంట్ సతీష్, పాత్రికేయులు సన్మానించారు. ఆ పాఠశాలలో విద్యార్థులు నృత్యాలు పలువురిని ఆకర్షించాయి.


బెల్లంపల్లిలో జెండా ఎగరేస్తున్న ఎమ్మెల్యే వినోద్


భీమిని మండలంలో..


మందమర్రిలో జెండా ఎగరేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు


నెన్నెలలో 79 మీటర్ల జాతీయ పతాకంతో విద్యార్థుల ర్యాలీ


తాండూర్ మండలంలో..

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

దండేపల్లిలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ

దండేపల్లి ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించినా మహనీ యులను యువత ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రఘనాథ్ వెరబెల్లి అన్నారు. హర్ ఘర్ తిరంగా స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకోని దండేపల్లిలో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించిన అనంతరం తిరంగా బైక్ ర్యాలీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయ భావం చాటాలని పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వికసిత్ భారత్ దిశగా గత 11 ఏళ్లుగా దేశం కోసం పని చేస్తుంది బీజేపీ ప్రభుత్వమే న్నారు. భారత్ దేశం మోదీతోనే అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. దం డేపల్లి నుంచి మ్యాదరిపేట, తాళ్లపేట, గూడెం రింగ్ రోడ్డు గుండా తిరంగా బైక్ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షకార్యదర్శు రవిగౌడ్, సంతోష్, అనిల్, మాజీ అధ్యక్షుడు రాజయ్య, నాయకులు దిలీప్, శేఖర్, వెంకటేశ్వర్లు, సురేందర్, కిషన్, రవీందర్, అశోక్, మల్లేష్, వెంకటేష్, రాకేష్, సురేందర్, నర్సింగ్, విజయందర్, హరికృష్ణ, సత్తయ్య, ఉమేష్, సత్తయ్య పాల్గొన్నారు.

కోటపల్లి : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగాలో భాగంగా శుక్రవారం బీజేపీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రం నుంచి సర్వాయిపేట, ఎసన్‌వాయి, ఎడగట్ట, పిన్నారం మీదుగా పారుపెల్లి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రటరీ దుర్గం అశోక్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్ల అవుతున్నా పల్లెల్లో పరిస్థితులు మారలేదని, రోడ్లు లేక గ్రామీణులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు పెద్దింటి స్వప్నపున్నంచంద్, ఎన్నికల కన్వీనర్ మంత్రి రామయ్య, జనరల్ సెక్రటరీలు కందుల వెంకటేష్, వడ్లకొండ రాజేష్, సీనియర్ నాయకుడు నాగేశ్వర్‌రావు, ఉపాధ్యక్షులు సంపత్, లక్ష్మణ్, తిరుపతి, బూత్ అధ్యక్షుడు శ్యాంసుందర్, రాకేష్, నర్సింహులు, చంద్రయ్య, రాజేందర్, మహేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


దండేపల్లిలో జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న రఘునాథ్

చెక్కుల పంపిణీ

హాజీపూర్, ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వేంపల్లిలో గల మంచిర్యాల గార్డెన్స్‌లో శుక్రవారం నియోజకవర్గంలోని పలువురి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, సీఎం సహాయనిధి కింద చెక్కులు పంపిణీ చేశారు. డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గానికి చెందిన 44 మంది లబ్ధిదారులకు 44 లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. సీఎం సహాయనిధి కింద 283 మంది లబ్ధిదారులకు 1.59కోట్లు విలువ గల చెక్కులు పంపిణీ చేశారు. సురేఖతో పాటు లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేంచంద్, ఆర్టీఏ సభ్యుడు శ్రీనివాస్, గడ్డం త్రిమూర్తి, తాజా, మాజీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా దివాకర్ రావు పుట్టిన రోజు వేడుకలు

నస్పూర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం నస్పూర్ పట్టణ, జిల్లా పార్టీ కార్యాలయాల్లో నాయకులు కేక్ కట్ చేసి సంబ రాలు చేశారు. నస్పూర్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి మెరుగు పవన్ కుమార్‌ల ఆధ్వర్యంలో నస్పూర్ కాలనీలోని పట్టణ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో దివాకర్ రావు పుట్టిన రోజు సంబరాలను జరిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, అత్తి సరోజ, అన్నపూర్ణ, గరిసె రామస్వామి పాల్గొన్నారు.

దండేపల్లి : బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో దండేపల్లిలో జన్మదిన వేడుకాలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ లింగన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచు గోట్ల భూమన్న, పట్టణ అధ్యక్షుడు అల్లంల సంతోష్, నాయకులు ఉన్నారు.


కేక్ కట్ చేస్తున్న దివాకర్‌రావు, బాల్క సుమన్

'ప్రాంతీయ పార్టీలే కేంద్రంలో చక్రం తిప్పుతాయ్'

శ్రీరాంపూర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : రానున్న రోజుల్లో ప్రాంతీయ పార్టీలే కేంద్రంలో చక్రం తిపుతాయని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు వ్యాఖ్యానించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నస్పూర్‌లోని టీబీజీకేఎస్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి, జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు ప్రజలకు మేలు చేసే ప్రయత్నం చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ఆయన ప్రజల గుండెల్లో నిలిచారని కొనియాడారు. అనంతరం టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ రావు, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్, కేంద్ర కమిటీ, డివిజ న్ కమిటీల నాయకులు పాల్గొన్నారు.

గుర్తింపు , ప్రాతినిధ్య సంఘాల వైఖరిని ఎండగట్టాలి

మందమర్రిటౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రతిపక్ష యూనియన్ ఐఎన్‌టీయూసీ విధానాల వైఖరిని కార్మికులు అర్థం చేసుకోవాలని, వారి విధానాలను ఎండగట్టాలని హెచ్ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ లాభాల వాటా ఇంత వరకు ప్రకటించకపోవడం సరైంది కాదన్నారు. ఈ రెండు సంఘాలు లాభాల వాటాపై ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. గుర్తింపు సంఘం ఎన్నికల ముందు కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తామని, మారుపేర్లు మారుస్తామని, ఇన్‌కంటాక్స్ రద్దు చేస్తామని హామీలు ఇచ్చిన ఏఐటీయూసీ గెలిచిన తర్వాత మర్చిపోయిందన్నారు. తమ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుందని గొప్పలు చెప్పిన ఐఎన్‌టీయూసీ సమస్యలపై ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ రెండు సంఘాలు నాటకాలు ఆడుతున్నాయన్నారు. నూతన క్వార్టర్ల నిర్మాణం చేయాలని, కొత్త గనులను తవ్వాలని, పని భారం తగ్గించాలని తదితర సమస్యలపై తమ యూనియన్ ఆందోళన చేస్తుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు సుదర్శన్, శ్రీనివాస్, రామస్వామి, ప్రభాకర్, రాజేష్ పాల్గొన్నారు.

ఓరియంట్‌లో ఊపందుకున్న ఎన్నికల ప్రచారం

దేవాపూర్‌లో మొదలైన క్యాంప్ రాజకీయాలు


దేవాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్మిక సంఘం నాయకకులు

కాసిపేట,ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): ఈ నెల 19న దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో నిర్వహించే గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఐదు యూనియన్లు ఎన్నికల బరిలో నిలిచాయి. రెండు యూనియన్ల మధ్యనే ప్రధానపోటి నెలకొంది. ఓరియంట్ సిమెంట్ స్టాఫ్ అండ్‌వర్కర్ ఫెరేషన్ నుంచి కొక్కిరాల సత్యపాల్‌రావు ప్రాతినిధ్యం వహిస్తుండగా లోకల్ ఓరియంట్ సిమెంట్ ఎంప్లాయిమెంట్ వర్కర్స్ యూనియన్‌కు పూస్కూరి విక్రమ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఐదు యూనియన్లు గేటు మీటింగ్ నిర్వహించుకునేందుకు డిప్యూటి లేబర్ కమిషనర్ షెడ్యూల్‌ను ప్రకటించింది.

ఓరియంట్ సిమెంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడేరేషన్ తెలంగాణ ఓరియంట్ సిమెంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఓరియంట్ సిమెంట్ కార్మిక సంఘాలకు ఈనెల 16న ఏటు మీటింగ్ నిర్వహించుకోవలని సూచించింది. అలాగే ఓరియంట్ సిమెంట్ పర్మినంట్ వర్కర్స్ లోకల్ యూనియన్‌తో పాటు లోకల్ ఓరియంట్ సిమెం ట్ ఎంప్లాయిమెంట్ వర్కర్స్ యూనియన్‌లకు ఈ నెల 17న గేటు మీటింగ్ నిర్వహించుకోవాలని ఎన్నికల షెడ్యూల్‌లో పేర్కొంది. ఎన్నికల నిబంధనలను ఎవరు అతిక్రమించిన ఎన్నికల నియమావాళి ప్రకారం చట్టపరంగా చర్యలు ఉంటాయని ఒక ప్రకటనలో తెలిపారు.

దేవాపూర్‌లో మొదలైన క్యాంప్ రాజకీయాలు...

ఓరియంట్ ఎన్నికల గడువు సమీపిస్తున్నవేళ ఓరియంట్‌లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఓరియంట్ ఎన్నికల్లో సర్వసాధారణమైన క్యాంప్ రాజకీయాలకు ఒక వర్గం ముందుగానే తెరలేపింది. గత బుధవారమే 30 మంది కార్మికులను తీర్థయాత్రలకు తరలించినట్లు సమాచారం. 257 కార్మికులు ఉన్న ఈ ఎ న్నికల్లో ఇంకెంత మంది క్యాంప్‌లతో తరలించాల్సి వస్తుందని సాధారణ ఓటర్లు ఆందోళనకు గురవుతున్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కుమరం భీం
జిల్లా వార్తలు
8
శనివారం 16 ఆగస్టు 2025





నగదు పురస్కారం అందజేస్తున్న బండ ప్రకాశ్

విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేత

జిల్లాలో పదో తరగతి, ఇంటర్‌లో అత్యుత్తమ మార్కులు సాధించి టాపర్లుగా నిలిచిన ఎనిమిది మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 10వేల చొప్పున నగదు పురస్కారాలను అందజేశారు. తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాల ఆసిఫాబాద్‌కు చెందిన గుండేటి వర్షిత్, సయ్యద్ ఉమేజ్‌నాజ్, మోహర్లే రా ము, అదిబా తహరీం, జడ్పీహెచ్ఎస్ కౌటాలకు చెందిన కె సాయికృష్ణ, జడ్పీహెచ్ఎస్ పెట్రోల్‌బంక్ కాగజ్‌నగర్‌కు చెందిన రీంసా తబసుం, తెలంగాణ ఆదర్శ పాఠశాల/కళాశాల సిర్పూర్(యూ)కు చెందిన ఎన్ రాజేష్, కేజీబీవీ రెబ్బెనకు చెందిన టి వర్షలకు ప్రకాష్ నగదు పురస్కారాలు అందుకున్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు..

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పట్టణంలోని పాఠశాలలతో పాటు వాంకిడి, కెరమెరి కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు దేశభక్తి ఉట్టిపడేలా చేపట్టిన గ్రూపు డ్యాన్సులు అందరిని అలరించాయి. భారతమాత వేషధారణలో విద్యార్థిని ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.





సభా వేదికపై శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, అధికారులు, ఎమ్మెల్యేలు



ప్రసంగిస్తున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్

జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

- అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు
- ప్రజాప్రభుత్వంలో అన్ని వర్గాలకు పెద్దపీట
- స్వాతంత్ర్య వేడుకల్లో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్



కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరిస్తున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్

ఆసిఫాబాద్/ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు అధికారుల సమన్వయంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని శాసనమం డలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా బండ ప్రకాష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో స్వయం పాలన అవశ్యకతను ప్రపంచానికి చాటిన జిల్లా ముద్దుబిడ్డ కుమరం భీంలాంటి ఎందరో మహనీయులను స్మరించుకోవడం మన విధి అన్నారు. ప్రభుత్వం పేద ప్రజల ఆహార భద్రతకు భరోసాను ఇస్తున్నదని అన్నారు. ఉగాది నుంచి సన్న బియ్యం ప్రారంభించి రూ. 13వేల కోట్ల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తుందన్నారు. జిల్లాలో 48వేల మందికి రేషన్ కార్డులను పంపిణీ చేశామని అన్నారు. జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద 51,523 మంది రైతులకు రూ. 465 కోట్లు అందించామని అన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద జిల్లాలో 1,33,306 మంది రైతుల ఖాతాల్లో రూ. 251 కోట్లు జమ చేశామని అన్నారు. రైతుబీమా పథకం కింద 501 మంది రైతు కుటుంబాలకు రూ.25 కోట్లను వారి నామినీల ఖాతాలో జమయ్యాయని అన్నారు. యాసంగి సీజన్‌లో 1218 మంది రైతులకు రూ. 2.84 కోట్ల సన్న బియ్యం బోనస్ చెల్లించామని వివరించారు. జిల్లాకు 7,398 ఇందిరమ్మ ఇళ్ల మంజూరయ్యాయని అన్నారు. ప్రస్తుతం వివిద దశల్లో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లును మార్చి 17న రాష్ట్ర శాస నసభలో ఆమోదించిందని చెప్పారు. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 1.68 కోట్ల మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నా రన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా ద్వారా జిల్లాలో అర్హులైన 72,817 కుటుంబాలకు రూ.31.58 కోట్లు రాయితీ అందిస్తున్నామని వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఐదు మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేశామని అన్నారు. సంక్షేమ వసతి గృహాలలోని, పాఠశాలలోని విద్యార్థులకు 40 శాతం డైట్ 200 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచి నూతన మెనూ అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహి స్తున్నా మన్నారు. రెవెన్యూ సదస్సుల్లో 4,356 దరఖాస్తులు రాగా అందులో 148 దరఖాస్తులు అధికారులు పరిష్కరించారని చెప్పారు. మిగతావి పరిశీలనలో ఉన్నాయన్నారు. జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమం కింద 51 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. అస్పిరేషన్ బ్లాక్‌లో తిర్యాణి మండలం దక్షిణ భారతదేశంలో మొదటి స్థానం, భారత దేశంలో 4వ స్థానంలో నిలిచిందన్నారు. ప్రభుత్వం అర్హులైన నిరుపేద లందరికీ సంక్షేమ ఫలాలు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతోందని తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ కాంతి లాల్ పాటిల్, అడిషనల్ కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, డీఎఫ్ఓ నీరజ్‌కుమార్, సబ్‌కలెక్టర్ శ్రద్ధశుక్లా, ఎఫ్‌డీవో సుశాంత్ సుఖ్ దేవ్ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

స్టాళ్ల పరిశీలన

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టరేట్‌లో అయా శాఖలు స్టాళ్లను ఏర్పాటు చేశారు. గ్రామీణాభివృద్ధి శాఖ, ఉద్యాన పట్టు పరిశ్రమశాఖ, గిరిజన సంక్షేమశాఖ, పాఠశాల విద్యాశాఖ, అటవీ శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన, వైద్య ఆరోగ్యశాఖ, మత్స్యశాఖ, జిల్లా పశుసంవర్ధకశాఖలు స్టాళ్లను ఏర్పాటు చేశారు. డిప్యూటీ చైర్మన్ బండప్రకాష్, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ కాంతిలాల్ పాటిల్, అడిషనల్ కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, డీఎఫ్ఓ నీరజ్‌కుమార్, సబ్‌కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఎఫ్‌డీవో సుశాంత్ సుఖ్‌దేవ్ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్‌బాబు స్టాళ్లను పరిశీలించారు.



స్టాళ్లను పరిశీలిస్తున్న నాయకులు, అధికారులు





ఉద్యోగులకు ఉత్తమ పురస్కారాలు..

ఆసిఫాబాద్/ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ శాఖలో పని చేస్తున్న ఉత్తమ అధికారులు 85 మందికి వేడుకల ముఖ్య అతిథిగా రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అవార్డులు ప్రదానం చేశారు. **జిల్లా అధికారుల విభాగంలో** శ్రద్ధశుక్లా(కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్), అబ్దుల్ నదీమ్ (హార్టికల్చర్), సజీవన్(బీసీ వెల్ఫేర్), అశ్వక్ అహ్మద్(మార్కెటింగ్), సిద్ధిఖి(మిషన్ భగీరథ), రాం చందర్(రవాణాశాఖ), శేషారావు(ఎస్పీడీసీఎల్), రమాదేవి (డీటీడీఓ), బిక్కు(డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్)లు ఉన్నారు. **రెవెన్యూ శాఖలో** ఇస్లావత్ సాయిప వన్, దండాల్ జీవన్‌సింగ్, సౌమ్య, శిల్పా, తిరుమల, బీర్ష, శ్వేత, లక్ష్మినారాయణ, రమణ. **ఇంటిలిజెన్స్ విభాగంలో** రమణ కుమార్, రవీందర్, సురేష్ **అగ్నిమాపక శాఖలో** ఎం.కార్తీక్(స్టేషన్ ఫైర్ ఆఫీసర్), నాగరాజు(ఫైర్‌మెన్), **ఎక్సైజ్ శాఖలో** ఎస్ రమేష్(ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్) **సివిల్ సప్లయి విభాగంలో** చిట్యాల తరుణ్, అందుకున్నారు. **పౌర సంబంధాల శాఖలో** శ్రీనివాస్, ల్యాండ్ రికార్డు విభాగంలో నర్సింహ, **మత్స్యశాఖలో** రామరాజు వైద్య శాఖలో అమరావతి, లక్ష్మి, శరణ్య, అశోక్‌కుమార్ **ప్రణాళిక విభాగంలో** నరేందర్, సురేష్ అందుకున్నారు.

ఎస్సీ అభివృద్ధి శాఖలో మధు, సత్యజిత్ మండల్ బీసీ వెల్ఫేర్‌లో సిద్దిక్ అతిక్, **గిరిజన సంక్షేమ శాఖలో** పోసుబాయి, దౌలత్ మైనార్టీ విభాగంలో షేక్ ఫహీం మున్సిపాలిటీలో రమేశ్(ఆసిఫాబాద్), సునీత(ఆసిఫాబాద్, మల్లయ్య (కాగజ్‌నగర్), సుధాకర్ (కాగజ్‌నగర్) **అటవీశాఖలో** అనిల్‌కుమార్(ఎఫ్ఆర్వో), షాహీద్(ఎఫ్‌బీఓ), నరేష్, ఇర్ఫాన్, **వ్యవసాయ విభాగంలో** రాజేష్, శ్వేత ప్రశంసాపత్రాలు అందజేశారు. **హార్టికల్చర్ విభాగంలో** సుప్రజ, **మిషన్ భగీరథలో** పృద్వీరాజ్, కృష్ణతేజ, రంజిత్‌కుమార్, సుధాకర్ **రవాణా శాఖలో** తిరుపతి (ఎంవీఐ), **ఇరిగేషన్ విభాగంలో** పుష్పలత, ఇంటర్మీడియట్ విద్యలో అస్మత్ అలీకి అవార్డు అందజేశారు. **మెడికల్ కాలేజీ లో** సఫియాబేగం **జిల్లా పరిషత్ విభాగంలో** రాజేందర్, సురేష్, సింహాద్రి, రాజేష్ **ఎస్పీడీసీఎల్‌లో** లక్ష్మిరాజం ఆయేషా, సత్తన్న **డీఆర్డీవో విభాగంలో** గోపతిరావు, అనిల్‌కుమార్, ధన్‌రాజ్, భీంరావు, **బ్యాంకు విభాగంలో** శ్రీనివాస్, పంచాయతీ రాజ్ విభాగంలో వెంకటరమణ, **హౌసింగ్ విభాగంలో** రత్నం బాపు, సందీప్, **పంచాయతీరాజ్ విభాగంలో** తరుణ్‌గౌడ్, శరణ్య, సునీలకుమార్, శంకర్, ఖలీల్, **మహిళా శిశు సంక్షేమ శాఖలో** శారద, గోపాలకృష్ణ శ్రీలత, సోంబాయి, రసిక, **మెప్మా విభాగంలో** జాడి అరుణకు అవార్డులు అందజేశారు.



ప్రశంసాపత్రం అందుకుంటున్న సబ్‌కలెక్టర్ శ్రద్ధశుక్లా



నదీం, జిల్లా ఉద్యాన అధికారి



సజీవన్, బీసీ సంక్షేమాధికారి



రాంచందర్, జిల్లా రవాణాధికారి



సిద్దిఖీ మిషన్ భగీరథ ఈఈ



శేషారావు విద్యుత్ ఎస్ఈ



రమాదేవి, గిరిజనాభివృద్ధిశాఖ



రామానుజం, కాగజ్‌నగర్ డీఎస్పీ



సత్యనారాయణ, వాంకిడి, సీఐ



ఉశన్న, ఉపాధ్యాయుడు



వెంకటరమణ, పీఆర్‌డీవో

ప్రవీణ్‌కుమార్‌కు సన్మానం

కాగజ్‌నగర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలో శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను మున్నూరు కాపు సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

కాగజ్‌నగర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): దైనందిన జీవితంలో ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రముఖ ప్రవచన కర్త, భాగవత శిరోమణి బ్రహ్మశ్రీ పెండ్యాల కిషన్ శర్మ తెలిపారు. స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో శివపురాణ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆధ్యాత్మికతతోనే శాంతి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు చిలువేరు సత్యనారాయణ, గంగాధర్, ఆర్య వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఫూలాజీబాబా ఆశయసాధనకు కృషి చేయాలి

వాంకిడి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పరమహంస ఫూలాజీ బాబా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ సర్పంచు బండె తుకారాం అన్నారు. మండల కేంద్రంలోని ఫూలాజీబాబా ధ్యాన కేంద్రంలో నిర్మించిన షెడ్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాబా ఆశిస్సులతో ఐదేళ్ల పాటు సర్పంచుగా పదవి చేపట్టానని ఆయన జ్ఞాపకార్థం షెడ్‌ను నిర్మించానని తెలిపారు. కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షుడు వినోద్, బీఆర్ఎస్ నాయకులు రాకేష్, శ్రీను, ధ్యాన మందిరం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

18 నుంచి సర్వేయర్లకు శిక్షణ

ఆసిఫాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని జిల్లా భూ కొలతల శాఖ కార్యాలయంలో ఈనెల 18 నుంచి రెండో బ్యాచ్ కోసం ఎంపికైన 83 మంది లైసెన్స్ సర్వేయరకు శిక్షణ ఉంటుందని భూ కొలతల అధికారి సోమేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ సర్టిఫికెట్లతో సకాలంలో హాజరు కావాలని సూచించారు.

పంటల పరిశీలన

దహెగాం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గిరివెల్లి, ఈటపెల్లి గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఏఈవో సుష్మిత శుక్రవారం రైతులతో కలిసి పరిశీలించారు. పంటలను నష్ట పోయిన రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరదల ఉధృతికి పత్తి పంట కొట్టుకు పోయిందని రైతులు వివరించారు.

విధులతో పాటు సేవా కార్యక్రమాలు



రక్తదానం చేస్తున్న అటవీశాఖ అధికారులు

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణతో పాటు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా అటవీ శాఖాధికారి నీరజ్‌కుమార్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎఫ్‌డీవో దేవిదాస్ అధ్యక్షతన మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కాగజ్‌నగర్ ఎఫ్‌డీవో సుశాంత్ సుఖదేవ్‌తో కలిసి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ శాఖలో విధి నిర్వహణ ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని తెలిపారు. అన్ని సవాళ్లను కూడా అధిగమిస్తూ విధి నిర్వహణ చేయడంతో పాటు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని దీనిలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలని అలా చేస్తే ఎటువంటి వ్యాధులు ధరి చేరవన్నారు. రక్తదానం చేయడం వల్ల మరొకరికి ప్రాణదానం చేయవచ్చన్నారు. రక్తదానం చేయడం వల్ల మరొకరికి ప్రాణధానంగా ఉపయోగపడుతుందన్నారు. రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో వినియోగించడం హర్షిందగ్గర విషయం అన్నారు. రక్తదాన శిబిరం విజయవంతం చేయడానికి ఆహర్నిశలు కృషి చేసిన సిబ్బందిని అభినందించారు. ఈ శిబిరంలో మొత్తం 62 యూనిట్లు సేకరించగా దీనిలో అటవీ శాఖ సిబ్బంది 54 మంది కాగా 8 మంది సామాజిక కార్యకర్తలు ఉన్నట్లు తెలిపారు. అనంతరం రక్తదాతలకు పండ్లు పంపిణీ చేశారు. రక్తదాన శిబిరాన్ని వైద్యుడు అజ్మత్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ రేంజ్ అధికారులు గోవింద్‌చంద్ సర్దార్, అనీల్‌కుమార్, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, డిప్యూటీ రేంజర్ యోగేష్, ఝాన్సీరాణి, చంద్రమోహన్, విజయ్, ప్రకాష్, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పరేడ్‌కు నేతృత్వం వహించిన ఏఎస్పీ



సీఎం రేవంత్‌రెడ్డికి గౌరవవందనం చేస్తున్న ఏఎస్పీ చిత్తరంజన్

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లోని చారిత్రక గోల్కొండ కోట ప్రాంగణంలో నిర్వహించిన పరేడ్‌కు ఆసిఫాబాద్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్ చిత్తరంజన్ నేతృత్వం వహించారు. తెలంగాణ కేడర్‌కు చెందిన 2022 బ్యాక్ అధికారి అయిన చిత్తరంజన్ 2024 సెప్టెంబరు 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పరేడ్‌కు కూడా కమాండర్‌గా వ్యవహరించి ప్రశంసలు అందుకున్నారు. ప్రస్తుతం ఆసిఫాబాద్ ఏఎస్పీగా పని చేస్తున్న ఆయన ప్రజా కేంద్రిత పోలీసింగ్ విధానంతో అభినందనలు అందుకున్నారు.